సాక్షి
మహబూబాబాద్
ఆదివారం । 1 । జనవరి । 2023



'చివరి' ప్రయాణం!

- నూతన వేడుకలకు ముందుగా కురవిలో రోడ్డు ప్రమాదం
- సేటు దగ్గర దావత్ డబ్బులకోసం వెళ్తూ ముగ్గురు అనంత లోకాలకు
- ఆటోను ఢీకొట్టిన గ్రానైట్ బండరాళ్ల లారీ
- కురవి మండల కేంద్రంలో ఘటన

- వివరాలు 10లో▸

హ్యాపీ న్యూ ఇయర్

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి జిల్లావాసులు ఘన స్వాగతం పలికారు. అర్ధ రాత్రి 12 గంటలకు 2023 నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ చిన్నా పెద్దా తేడా లేకుండా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు.

–సాక్షి, నెట్‌వర్క్





నూతన ఒరవడితో పనిచేస్తాం

- కొత్త సంవత్సరం సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధుల అభిప్రాయం

గత సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ..నూతన సంవత్సరంలో అడుగు పెట్టిన సందర్భంగా జిల్లా సమాగ్రాభివృద్ధి, సంక్షేమ పథకాలను అట్టడుగు వర్గాలకు చేర్చడంపై దృష్టి సారిస్తామని మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ కవిత, కలెక్టర్ శశాంక, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

–సాక్షి, మహబూబాబాద్

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం



ఈ ఏడాది మెరుగైన బోధన, వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేస్తాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తాం. అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధితో పాటు మున్సిపాలిటీల సుందరీకరణపై దృష్టి సారిస్తాం.

-శశాంక, కలెక్టర్

మరింత చేరువలో పోలీసింగ్



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. సామాన్య ప్రజలు సైతం నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వారి సమస్యలను చెప్పుకునే వాతావరణం కల్పించాం.

-శరత్‌చంద్ర పవార్, ఎస్పీ

నూతనోత్సాహంతో అభివృద్ధి..



తొర్రూరు: నూతన సంవత్సరంలో పాలకుర్తి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కార్యచరణ రూపొందించుకున్నా. రూ.కోట్ల నిధులతో రహదారులు, డబుల్‌రోడ్లు, తాగునీటి సౌకర్యం, డ్రెయినేజీలు తదితర అభివృద్ధి పనులు చేయిస్తా. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేస్తాం.

-ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి

మానుకోటను ఆదర్శంగా మారుస్తా..



గడిచిన ఏడాది ప్రజల సేవలో నిమగ్నమయ్యాము. నాకు వ్యక్తిగతంతో అమ్మా, నాన్నలను కోల్పోయాను. కానీ సీఎం ఆశీస్సులతో ప్రజా సంక్షేమంలో భాగస్వామ్యం అయ్యాను. ఈ ఏడాది మానుకోటకు సీఎం కేసీఆర్‌ను తీసుకొస్తా. మానుకోటను మరింత అభివృద్ధి చేసేందుకు నిధులు సేకరించి ఆదర్శంగా మారుస్తా.

-సత్యవతి రాథోడ్, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి

ప్రజలకు సేవ చేస్తా..



గడిచిన సంవత్సరం ప్రజలకు ఇచ్చిన హామీలకన్నా ఎక్కువగా పనిచేసినందుకు సంతోషంగా ఉంది. ఈ ఏడాది కూడా ముఖ్యమంత్రి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవచేస్తా. మరిన్ని పథకాల ద్వారా అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తా.

-మాలోత్ కవిత, ఎంపీ మహబూబాబాద్ పార్లమెంట్

అభివృద్ధిలో ముందుండాలి..



నూతన సంవత్సరంలో అందరు బాగుండాలి. మానుకోట నియోజకవర్గం అభివృద్ధిలో ముందుండాలి. సీఎం ఆశీస్సులు, ప్రజల మద్దతు కావాలి. సీఎం చేతుల మీదుగా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవంతో పాటు అభివృద్ధి నిధులు కావాలని కోరుతాం.

-బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే మహబూబాబాద్

'కంటి వెలుగు'కు సిద్ధం కావాలి



సమావేశంలో పాల్గొన్న అంబరీష్, సిబ్బంది

తొర్రూరు: జిల్లాలో 'కంటి వెలుగు' విజయవంతానికి సర్వం సిద్ధం చేయాలని కంటి వెలుగు జిల్లా నోడల్ అధికారి అంబరీష్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. కంటి వెలుగు యాప్‌పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మురళీధర్‌తో కలిసి అంబరీష్ మాట్లాడారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు చేయనున్నామని, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మీరాజ్, రేణుక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు

రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు ఎంపిక

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు జనవరి 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్మల్ జిల్లా, కొండాపూర్లోని సెయింట్ థామస్ హైస్కూల్లో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనకు సీనియర్స్, జూనియర్స్ నుంచి 7, ఉపాధ్యాయ ప్రదర్శన ఒకటి పాల్గొంటార న్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు, గైడ్ ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారిని సంప్రదించాలన్నారు.

రోడ్డుపైనే ట్రెంచ్ పనులు

● ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

కొత్తగూడ: ములుగు నియోజకవర్గ కేంద్రానికి కొత్తగూడ మండలాన్ని అనుసంధానం చేసే రోడ్డుకు అడ్డంగా ఫారెస్ట్ అధికారులు శనివారం ట్రెంచ్ తీశారు. ఓటాయి, రేణ్యతండా గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడ మండల వాసులను ములుగు నియోజక వర్గానికి వెళ్లేందుకు రేణ్యతం డా మీదుగా పొట్లాపురం గ్రామం నుంచి వేళ్లే విధంగా మట్టి రోడ్డునుంచి వెళ్లాలి. ఈ రోడ్డును అభివృద్ధి చేసేందుకు దివం గత గిరిజన సంక్షేమ శాఖ మంత్రి చందూలాల్ నివేదికలు పంపారు. రోడ్డు అభివృద్ధి కోసం ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క సైతం పలుమార్లు ఉద్యమాలు చేశారు. రోడ్డును అభి వృద్ధి చేయక పోగా ఉన్న రోడ్డుపైనుంచి రవాణా పూర్తిగా బంద్ చేస్తూ అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు ట్రెంచ్‌లు తీశారు. దీంతో అధికారుల తీరుపై స్థానికులు తీవ్రఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ గ్రామాలను ఫారెస్ట్ అధికారులు అష్టదిగ్బం దనం చేస్తున్నారని విమర్శించారు. బీటీ రోడ్ల రెన్యూవల్‌కు అనుమతులు ఇవ్వడం లేదు, మట్టి రోడ్లను పూర్తిగా మూసేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం లో ప్రజలను నివసించేందుకు వీలు లేకుండా ఫారెస్ట్ అధికారులు కుట్ర చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ములుగు– కొత్తగూడ రోడ్డును అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై ట్రెంచ్ తీస్తున్న పొక్లెయినర్

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ




కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల, డోర్నకల్, తహసీల్దారు బంజర గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం అదనపు కలెక్టర్ డేవిడ్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యంతో పాటు మిల్లులకు తరలించిన ధాన్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏర్పాటు చేసిన వసతులను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చే ధాన్యాన్ని మిల్లులకు వెంటనే తరలించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వాతిబిందు, ఆర్ఐ రామ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు



వేణుగోపాలస్వామి ఆలయంలో..



విద్యుత్ దీప కాంతుల్లో యేసు దేవాలయం

మహబూబాబాద్ రూరల్: నూతన సంవత్సర రాకను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆలయాలు, చర్చిల్లో నేడు (ఆదివారం) ప్రత్యేక ప్రార్థనలు, పూజలు జరుగుతాయని ఆయా ఆలయాల నిర్వాహకులు శనివారం తెలి పారు. ప్రత్యేకంగా చర్చిలు, ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

వెంకటేశ్వర్లు ఆశయాలను కొనసాగించాలి

మహబూబాబాద్ అర్బన్: సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి, ప్రజానాయకుడు తలారి వెంకటేశ్వర్లు ఆశయాలు కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. తలారి వెంకటేశ్వర్లు 10వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని వివేకానంద సెంటర్‌లో శనివారం వెంకటేశ్వర్లు చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సౌభాగ్యలక్ష్మి, శ్రావణ్, వి.శ్రావణ్, సుధాకర్, మల్లయ్య, వికాస్, బాలాజీ, చిరంజీవి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ఒకేరోజు 17 మంది బాలికల జన్మదినం



కేక్ కట్ చేస్తున్న హెచ్‌డబ్ల్యూఓ పద్మ

కురవి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 17 మంది బాలికల పుట్టిన రోజు వేడుకలను పాఠశాల హెచ్‌డబ్ల్యూఓ పద్మ, హెచ్‌ఎం డీసీఎస్ శర్మ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అందరి తరఫున కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. పాఠశాలలో చదువుకుంటున్న బాలికలు దుర్గ, నందిని, స్వాతి, దివ్య, శ్రీదేవి, శైలజ, కల్యాణి, అఖిల, సరస్వతీ, ప్రియాంక, దివ్య, రాజేశ్వరీ, మహేశ్వరీ, మౌనిక, స్వాతి, మానస, హరితల జన్మదిన వేడుకలు ఒకే రోజు రావడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

సాయినాథుడికి 'లక్ష పుష్పార్చన'



పూజలు చేస్తున్న ట్రస్ట్ బాధ్యులు

మహబూబాబాద్ రూరల్: షిర్డీ సాయినాథుడికి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని శ్రీసాయి మందిరంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సాయినాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 23 ఏళ్లైన సందర్భంగా బాబాకు లక్షపుష్పార్చన పూజ చేశామని శ్రీసాయి మందిర సేవా ట్రస్ట్ అధ్యక్షుడు వందనం కమల్, కార్యదర్శి ఇమ్మడి చంద్రప్రకాశ్, కోశాధికారి బొడ్ల రామకృష్ణ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై మంగాచార్యులు, రామానుజాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందంజ

మహబూబాబాద్: జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో ఉందని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పలు అంశాలపై అదనపు కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి జీపీకి ట్రాక్టర్ ట్యాంకర్లను ఏర్పాటు చేసినందున హరితహారంలో మొక్కలు నీటితో పాటు పలుపనులకు ఉపయోగపడుతున్నాయన్నారు. శ్మశాన వాటికలకు సరికొత్త రూపు వచ్చిందన్నారు. వీసీలో మానుకోట జిల్లా నుంచి జెడ్పీ సీఈఓ రమాదేవి, డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్యా, డీపీఓ సాయిబాబా పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూతనందించాలి

● జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ



దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేస్తున్న రామకృష్ణ

మహబూబాబాద్: ప్రతిఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, దివ్యాంగులకు చేయూతనందించాలని జిల్లా ఉపాధి అధికారి డీఎస్‌వీ రామకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో హోమ్ స్టెప్స్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన దివ్యాంగుడు టి. క్రాంతికి వీల్ చైర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఇతరులకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, మోహన్, రమేష్, భువన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

మానుకోట జైలర్‌గా శ్రీనివాసరావు



మహబూబాబాద్ రూరల్: మానుబూబాబాద్ సబ్ జైలు సూపరింటెండెంట్ (జైలర్)గా మల్లెల శ్రీనివాసరావు శనివారం విధుల్లో చేరనున్నారు. ఇల్లందు సబ్ జైలులో డిప్యూటీ జైలర్‌గా పనిచేసిన శ్రీనివాసరావు పదోన్నతిపై మహబూబాబాద్‌కు వస్తున్నారు. మహబూబాబాద్ సబ్ జైలు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ బదిలీపై ఇల్లందుకు వెళ్తున్నారు.

ఈకేవైసీ చేయించుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న చత్రునాయక్

కేసముద్రం/చిన్నగూడూరు: పీఎం ఈకేవైసీని రైతులు తప్పనిసరిగా మీసేవా కేంద్రాల్లో చేయించుకోవాలని డీఏఓ చత్రునాయక్ అన్నారు. శనివారం కేసముద్రం, చిన్నగూడూరు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించి రైతులకు సూచించారు. రైతులు తమ ఫోన్ నంబర్‌ను ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శోభన్‌బాబు, ఈఓ వెంకన్న, ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుడికి డైరెక్టర్ పోస్టు ఇవ్వాలి

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో డైరెక్టర్ పోస్టును నాయీబ్రాహ్మణ కులస్తులకు ఇవ్వాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జంపాల మల్లేశం శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దీనికై నాయీబ్రాహ్మణ కులస్తులు ఐక్యంగా ఉండి పోరాడాలని ఆయన పేర్కొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

బిల్డింగ్ అమ్మబడును

■ వరంగల్ ఖిలా వరంగల్ ఉర్సు దర్గా దగ్గరలో మెయిన్ రోడ్‌కు తూర్పు ఫేసింగ్ గల 200 గజాల బిల్డింగ్ అమ్మబడును. వివరాలకు వెంటనే సంప్ర॥ 6300185339, 9347219693. [W-775936]

PLOT FOR SALE

■ హసన్‌పర్తి కాలనీ RTC కాలనీ St.Marys హైస్కూల్ దగ్గర 231 చ॥గ॥ల W/F 30 ft రోడ్లు రెండువైపుల గల ప్లాటు అమ్మబడును. నో బ్రోకర్స్ సంప్ర॥ 9391993271. [W-775755]

■ మామునూర్‌లో అభివృద్ధి చేసిన కుడా లే అవుట్ 263, 228, 200, 165, 134 గజాల ప్లాట్లకై. సెల్: 9032111600. [W-775754]

■ షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా) సమీపంలో BBG (బిల్డింగ్ బ్లాక్స్) లోని ప్లాట్లు కొనబడును, అమ్మబడును. సెల్. 8309715131, 9010707747. [J-1303]

SERVICES

డాక్యుమెంట్స్ పోయినవి

■ నేను, మహ్మద్ గులాం, S/o గులాం దస్తగిరి, వ: 68 సం॥, వృత్తి: రిటైర్డ్ ఎంప్లాయ్, ఇ.నెం.10-5-175, గిర్మాజీపేట, వరంగల్ జిల్లా. నా అవసర నిమిత్తం ఆటోలో గిర్మాజీపేట నుండి రత్న హోటల్ వరకు ప్రయాణిస్తున్న క్రమంలో ఒరిజినల్ ల్యాండ్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 479/1984, గ్రా॥ గొర్రెకుంటలో గల స్థలానికి సంబంధించినవి మం॥ గీసుగొండ, వరంగల్ జిల్లా చెందినవి. ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో నా సెల్ నెం.9849571983 కి సంప్రదించి తగిన పారితోషికం అందించబడును. [W-1144033]

VISION WATER PURIFIER

■ New year Offers 50% Discount All Purifier Sales & Service, Cell: 8499004848, 9652104848. [WA-6452]

FINANCE

■ హౌసింగ్, బిజినెస్, పర్సనల్, మార్టిగేజ్ & ఉద్యోగస్తులందరికి పర్సనల్ ఋణాలు ఏ బ్యాంకులలో అయినా ఇప్పించబడును & IT Returns, GST License చేయబడును. పద్మావతి ఫైనాన్స్-WGL. 9618767116 [W-775931]

OLD AGE HOME

■ స్టార్ ఓల్డ్ ఏజ్‌హోమ్/ హోంకేర్ సర్వీస్ 24 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషెంట్‌లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి ఇంటి పని, వంట పని, చేయుటకు, మీ ఇంటి వద్దకే అనుభవం గల వర్కర్లని, స్త్రీ, పురుషులను పంపించగలము. సెల్ నెం: 8897730132, 8186926067. [W-775756]

BUSINESS OFFER

■ మీ ఖాళీ సమయాన్ని సైతం డబ్బుగా మార్చుకోవాలనుందా? మీరు ఫ్రీగా ఉండే సమయంలో నెలకు 10,000 నుండి 30,000 వేల సంపాదించండి. మీకు అన్ని రకాల స్కిల్స్ ఇస్తాం. మీ జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చే అవకాశం మా దగ్గర ఉంది. Entry Fee 100 రూ/- Ph: 9701715710 అనిత [W-775937]

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

CHANGE OF NAME

■ I, Kumbham Satyanarayana, S/o. Kumbham Ramreddy, R/o. 1-8-151/2, Balasamudram, Hanamakonda, Warangal Urban, Telangana - 506001, have Changed my Name and shall hereafter be known as Kumbham Satyanarayana Reddy for all Proposes. [HA-7845]

WANTED

■ కిరాణం & జనరల్ స్టోర్స్‌లో పని చేయుటకు 1సం॥ అనుభవం గల స్త్రీ/పు॥ కావలెను. ఆకర్షణీయమైన జీతం. వరంగల్ లోకల్ వారికి మాత్రమే. యువరాజ్ కిరాణం, అండర్‌బ్రిడ్జ్ దగ్గర, WGL, 9490133696. [W-775892]

■ Wanted ITI Civil / Diplomo Civil Holder To Work at Bank Valuers Office Warangal Send Resume, Whatsapp No : 95057 99599 [V- 776958]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776225]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194 [G-338]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్‌ను చూసుకోవడానికి వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీతం: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్ : 9848571888. [H-786810]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంటికేర్/ ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568862, 9963489661 [HA-789]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/- రూ॥ అదనపు లైను 60/- రూ॥ మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ	9505507558
	9010144453
వరంగల్	9705748198
నర్సంపేట	9505507558
జనగామ	9951602871
మహబూబాబాద్	9010144453
జయశంకర్ భూపాలపల్లి	9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.